నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 7 జనవరి 2024

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- పత్రికలు,ప్రసార మాధ్యమాలు ముఖ్య భూమిక పోషిస్తాయి
- వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నేటి దినపత్రిక సూర్య 2024వ సంవత్సర నూతన క్యాలెండర్ ను శనివారం రాష్ట్ర వైద్యా,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో నీ ఆయన గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ప్రజల పక్షాన పత్రికా రంగంలో సేవలందిస్తున్నసూర్యదినపత్రిక లైన్ బాగుందని ఆ పత్రిక యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల సమస్యలు వెలికి తీయడంలో పత్రికలు,ప్రసార మాధ్యమాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంచార్జ్ సురేందర్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించినందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ రిపోర్టర్ శ్రీనివాస్. మునిపల్లి రిపోర్టర్ ఇర్ఫాన్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని... తీసుకురాడమే ప్రజాపాలన..!



- దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి..
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.
- అభివృద్ధి ,సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయి.
- విద్య, వైద్య మెరుగు కోసం ప్రత్యేక దృష్టి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకురావడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని గత నెల 28 నుండి ఈ రోజు 6 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం మెదక్ , పట్టణం లో సాయి బాలాజీ గార్డెన్ ఏర్పాటుచేసిన 29,30,31, - 32 వార్డు లు , దుబ్బాక నియోజకవర్గం, చేగుంట గ్రామంలోను , ,గజ్వేల్ నియోజకవర్గం , తూప్రాన్ ,16వ వార్డు లలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యాక్రమము ప్రజాపాలనలో ముఖ్య అతిథి ఆయనపాల్గొన్నారు . సీఎం సనీదేశం తో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆరు గ్యారంటీ లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ , అందులో రెండు గ్యారంటీలను ముందుగానే అమలు పరచిందనీ తెలిపారు. ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రెండు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. పది లక్షలకు పెంచడం ద్వారా రెండు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు మిగిలిన గ్యారెంటీలను సైతం త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో విద్య వైద్య సౌకర్యాల మెరుగుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అనంతరం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావును ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఆయన పట్టు వదలని విక్రమార్కుడనీ. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశం తో తను ఎంతో శ్రమించి పొందిన వైద్య వృత్తినీ సైతం వదులుకొని ప్రజల్లోకి వచ్చిన వ్యక్తి అని కొనియాడారు. మీ ఎమ్మెల్యే సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్శిషా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 469 గ్రామపంచాయతీలు,75 వార్డుల లో 1,98,000 దరఖాస్తులు ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ ల కోసం దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అధికారులు ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు , ఐకెపి సిబ్బంది అన్ని గ్రామాలలో ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం ద్వారా ఇప్పటివరకు 99 శాతం దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నిటిని వెంటనే ఆన్ లైన్ చేసేలా ఏర్పాట్లు ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, ప్రత్యేకాధికారి జయరాజ్ , జడ్పీసీఈఓ శైలేష్ , జామ్లానాయక్ , మునిసిపల్ చైర్మన్లు చంద్రపాల్ , రావేందర్ గౌడ్ , ఆర్డీవో లు జయచంద్రారెడ్డి , అంబదాస్ రాజేశ్వర్ , మునిసిపల్ కమిషనర్లు ,తహసీల్దార్లు , ప్రజాప్రతినిధులు , సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# క్వాలిటీ డాటా ఎంట్రీ కావాలి..!

డాటా ఎంట్రీ వంద శాతం కరెక్టుగా ఉండాలి.
: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన గ్రామ సభల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభించాలని, క్వాలిటీ డేటా ఎంట్రీ కావాలని, తప్పులు లేకుండా చేయాలని సూచించారు .వెబ్సైట్ లాగిన్స్ కేటాయించడం జరిగిందని, ప్రతి ఒక్క దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేయాలని పూర్తి జాగ్రత్తలతో ఎలాంటి తప్పులు లేకుండా డేటా నమోదు చేయించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ వార్డు, ప్రతి గ్రామపంచాయతీలో స్వీకరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేసుకోవాలని, ప్రాపర్ గా ఎంట్రీ చేయాలన్నారు. సంబంధిత పర్యవేక్షణ అధికారులు బాధ్యతగా డేటా ఎంట్రీ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా పర్యవేక్షించాలన్నారు. డేటా ఎంట్రి పూర్తి కాగానే దరఖాస్తులను జాగ్రత్తగాభద్రపరచాలని సూచించారు. ఇంకా డేటా ఏంట్రీ ప్రారంభించని వారు లాగిన్స్ క్రియేట్ చేయించి ఈరోజు నుండి చేయించాలని సంబంధిత ఎం పి డి ఓ లకు తెలిపారు. ఎక్కడైనా కంప్యూటర్ సిస్టమ్స్ అవసరం ఉన్నట్లైతే ఆర్డిఓ ల కోఆర్డినేషన్ తో సమకూర్చుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకున్నారు? లాగిన్స్ ఇచ్చారా? రోజుకు ఎన్ని పూర్తి చేయాలన్న ప్లానింగ్ చేసుకున్నారూ?ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి అంటూ అడగగా, ఆయా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత వివరాలను కలెక్టర్కు వివరించారు.టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం
7 జనవరి 2024

# ట్రేడింగ్ బిజినెస్ పేరిట మోసగించిన ముఠాను పట్టుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యునిటీ స్టాక్స్ ట్రేడింగ్ బిజినెస్‌లో పెట్టుబడి పెడితే,అధిక లాభాలను పొందవచ్చంటూ అమాయకులను మోసగించిన ఇద్దరు నిందితులను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు ల్యాబ్‌టాప్‌లు,ఆరు మొబైల్ ఫోన్లు,ఐదు చెక్కు బుక్కులు,ఆరు మొబైల్ సిమ్ కార్డులు, విభిన్న బ్యాంకుల 15 డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....సైబర్ నిందితుడు అయిన రోనక్ తన్నా అనే ఇతను బ్యాంకు ఖాతాను జుడిత్ గోన్‌సాల్వేస్‌నుంచి,సనా మహ్మద్ ఖురేషి,ఇతరులనుంచి దేశ వ్యాప్తంగా డబ్బులు వసూలు చేసి,దుబాయ్‌లోని కంపెనీలో డబ్బులు జమచేస్తే అధిక లాభాలు పొందవచ్చని వారిని న మ్మించాడు. వసూలు చేసిన ఖాతాలను మరో నిందితుడు అయిన అర్జున్ యుగ్,నితిన్‌లు దుబాయ్‌లో కమీషన్ కింద వీరు లక్షనుంచి రెండు లక్షలవరకు కమీషన్ తీసుకునేవారు. ఖాతాలో జమచేసిన డబ్బులు బాధితుడి ఖాతాలో పూర్తిస్థాయిలో పడకపోవడంతో, తాము నిండా మోసపోయినట్లు భావించి, నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో,రంగంలోకి దిగిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుల వ్యాపార లావాదేవీలపై నిఘాపెట్టి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి బ్యాంకు ఖాతాల బుక్కులు,డెబిట్ కార్డులు,మొబైల్ ఫోన్లు,చెక్కు బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ఈ దాడి కేసులో డి.సి.పి. డి. కవిత,ఏ.సి.పి.ఆర్.జి.శివ మారుతి,ఇన్‌స్పెక్టర్ సిహెచ్.గంగాధర్, టీమ్ సభ్యులు ఉమా, పి.సి.సిహెచ్.సునీల్‌కుమార్,ఎం.జి.సుదర్శన్,బి. నరేష్, పి. ఆశోక్,ఎస్.సాయినాథ్‌లు పాల్గొన్నారు

సికింద్రాబాద్, మేజర్‌న్యూస్ : అయోధ్య శ్రీ రాముడి దగ్గరి నుండి వచ్చిన పూజిత అక్షతలు, ఫోటో మరియు కరపత్రం గ్రా రెజిమెంటల్ బజార్లో ఇంటింటికి డివిజన్ కార్పొరేటర్ కోంతం దీపిక నరేష్ అందచేశారు. ★ఆ సీతారామచంద్రుల అనుగ్రహం మన అందరిపైన ప్రసరించాలని, దేశమంతా రామమయం కావాలని కోరుకుంటూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన రామమందిరం ప్రారంభోత్సవం అవుతున్న శుభ సందర్భంగా మన ప్రధానమంత్రి పిలువు మేరకు ప్రజలందరూ ప్రత్యేక పూజలు చేసుకొని సాయంత్రం ఐదు రామజోతులను వెలిగించి దీపావళి పండుగ జరువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు , బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక అని తెలిపారు. ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమాని



జయప్రదం చేసిన హిందూ వాహిని కార్యకర్తలు, బజరంగ్దళ్ కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అందరికీ హృాఎదయపూర్వక ధన్యవాదాలు.

# శనివారంతో ముగిసిన ప్రజా పాలన అభయహస్తం

## సోమవారం నుండి తాసిల్దార్ కార్యాలయంలో తీసుకోబడును



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన ప్రజా పాలన అభయహస్తంలో భాగంగా సికింద్రాబాద్‌కు నియోజకివర్గం డివిజన్‌లోని సెంటర్లలో ప్రజాపాలన మొదలైన నుంచి శనివారం వరకు డివిజన్ కాంగ్రెస్ నాయకులు సెంటర్ల దగ్గరనే ఉండి ఫామ్స్ ఇప్పిస్తూ సరిచూస్తూ ప్రజలు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూశారు. కాంగ్రెస్ నాయకుడు గంట రాజు సాగర్ మాట్లాడుతూ ప్రతి నాలుగు నెలలకు పొకసారి ప్రజాపాలన అభయం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాజీ అధ్యక్షుడు గంట రాజు సాగర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంత కృష్ణారావు లీగల్ నవీన్ మంద ప్రభాకర్ యువజన కాంగ్రెస్ సాయిరచంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక 127 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం, యూత్ ఫెస్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృాఎతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృాఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా కవి అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళా వేదిక జాతీయకన్వీనర్ అంతర్జాతీయ సమన్వయ కర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో జనవరి 21వ తేది 2024 ఆదివారం హైదరాబాదులో నిర్వహించే శ్రీశ్రీ కళావేదిక 127వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం మరియు యూత్ ఫెస్ట్ బ్రోచర్ ను ఈ రోజు హైదరాబాద్ లో ప్రముఖ కిన్నెర కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ మరియు శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి డా. సతీష్ ఎర్ర పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన ముగింపు కార్యక్రమంను పురస్కరిం చుకుని అభయహస్తం పథకాల దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను శనివారం కాం గ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఉస్మాన్ బిన్ మహ్మద్ ఆల్ హాజ్రీ గుడిమల్కాపూర్,కార్వాన్ డివిజన్‌లోని పలు స్వీకరణ కేంద్రాలను సందర్శి ంచి,అక్కడి సిబ్బందినికల్సి,దరఖాస్తుల సమర్పణకు సంబంధించి పూర్తి వివరా లను అడిగితెలుసుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతోకల్సి ప్రజలు సమర్పి ంచిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడిమ ల్కాపూర్, కార్వాన్ డివిజన్ నేతలు దుర్గా ప్రసాద్,జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి పనుల పర్యవేక్షణ : కార్పొరేటర్




హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలిసి అభివృా ఎద్ధి పనులను పరిశీలించారు. డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ, పరమేశ్వర కాలనీ, శుభోదయ కాలనీల్లో జరుగున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. కాలనీలో వీధి చివర ఉండే ఇళ్లకు కూడా డ్రైనేజీ లైన్ కలువుకోవడానికి వీలుగా వుండే విదంగా లైన్ ఎక్స్టెంషన్ చేసి వేయాలని సూచించారు. పర్యవేక్షణలో హెచ్ ఎం డబ్ల్యూఎస్ ఆండ్ ఎస్ బీ మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు నాయక్, నాయకులు ఎర్రవల్లి సత్యనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



రేవతి ప్రసాద్ ఫ్యూచర్ టీచర్స్ అకాడమీ విద్యార్థులు హరిహర కళ భవన్ లో నాట్య ప్రదర్శన ఇచ్చారు. ఈ నాట్యం మనోహరంగా సాగింది.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# బూత్ స్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేయాలి

### శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి




చందానగర్,మేజర్ న్యూస్ : బూత్ స్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేయాలనీ శేరిలింగంపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి డాక్టర్ మాధవ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్ పాల్గొని రానున్న రోజుల్లో జనసేన పార్టీ ని డివిజన్ స్థాయిలో చేపట్టబోయే వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని అన్నారు. అందరి ఆలోచనలను పరిగణలోకి తీసుకుని పార్టీ బలోపేతానికి తగిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా మును ముందు జనసేన పార్టీ సిద్ధాంతాలను నియోజవర్గస్థాయిలో ప్రతి గడప గడపకు తీసుకెళ్లే కార్యచరణ రూపొందిస్తున్నట్లు మాధవ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్ధకథ

**ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్; ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్.. దేవిదాస్ మహారాజ్ లు అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట పట్టణంలోని రామాలయంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామాలయం నుండి భవాని మందిరి వరకు ర్యాలీగా ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు.. మన భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంతోపాటు ప్రతి ఒక్కరు మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జనవరి 22వ తేదీన జరుగుతుందని.. ఆరోజు సాయంత్రం ప్రతి ఇంటిలో 5 శ్రీరామ జ్యోతులను వెలిగించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. రామాలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు కోశాధికారి కందుకూరి రవీందర్.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఎంపీటీసీలు వీణ శుభాష్ గౌడ్ దత్తు.. శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర బాధ్యులు సీతారామారావు. దాదిగారి గంగాధర్ అన్నారం సత్యనారాయణ.. సర్వేశ్వర్ నరసింహులు చారి.. సంతోష్ కుమార్.. రవి వర్మ సతీష్ గౌడ్ గార్ల సర్వేశ్వర్ వీరప్ప జైహింద్ రెడ్డి అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిపిటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



జగదేవపూర్, మేజర్ న్యూస్; జగదేవపూర్ టీపీటీఎఫ్ మండల శాఖ అధ్వర్యంలో 2024 నూతన సంవత్సర కాలెండర్ను జగదేవపూర్ కాంప్లెక్స్ పాఠశాలలో శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఉదయ్ భాస్కర్ రెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్యలు విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలుగా మంచి విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉందని టిపిటిఎఫ్ క్యాలెండరు భాధ్యతలకు నిలబడు అనే మోటో తో ఉండడం హర్షనీయమని అన్నారు. అధ్యక్ష కార్యదర్శులు నేతి శంకర్, సత్తయ్య మాట్లాడుతూ ఈ 2024 సంవత్సరాన్ని సమస్యల సాధనా సంవత్సరంగా టీపీటీఎఫ్ బావిస్తుందని అన్నారు. సి.పి.యస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి బదిలీలు, ప్రమోషన్ ప్రక్రియ ప్రారంభించాలని, కోర్టు సమస్యలన్నింటికి పరిష్కార మార్గం ఆలోచించాలని, దీర్ఘ కాలికంగా పెండింగులో వున్న బిల్లులన్నీ మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా బదిలీ ఉత్తర్వులు పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిలీవ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంకం వెంకటేశ్వర్లు, రాములు, జలంధర్ రెడ్డి, బాల నర్సింహా రెడ్డి, మురళి, రాజేష్, మహమూద్, నర్సిములు, చంద్రం, నాగబూషణం, శివకేష్ అశోక్, శోభా రాని, మంజుల, అరుణ, భవాని, అమృతమ్మ, అర్పిత, రాజేశ్వరీ, షాకేరా బేగం, బాలమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్ధకథ


- ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి..
- కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్.




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్; ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్.. దేవిదాస్ మహారాజ్ లు అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట పట్టణంలోని రామాలయంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామాలయం నుండి భవాని మందిరి వరకు ర్యాలీగా ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు.. మన భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంతోపాటు ప్రతి ఒక్కరు మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జనవరి 22వ తేదీన జరుగుతుందని.. అరోజు సాయంత్రం ప్రతి ఇంటిలో 5 శ్రీరామ జ్యోతులను వెలిగించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్.. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. రామాలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు కోశాధికారి కందుకూరి రవీందర్.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్.. ఎంపీటీసీలు వీణ శుభాష్ గౌడ్ దత్తు.. శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర బాధ్యులు సీతారామారావు. దాదిగారి గంగాధర్ అన్నారం సత్యనారాయణ.. సర్వేశ్వర్ నరసింహులు చారి.. సంతోష్ కుమార్.. రవి వర్మ సతీష్ గౌడ్ గార్ల సర్వేశ్వర్ వీరప్ప జైహింద్ రెడ్డి అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

**బొల్లారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో శనివారం ప్రజా పాలన ముగింపు కార్యక్రమంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 7, 8 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ప్రజాప్రతినిధులతో పాల్గొని ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... 6 గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. హెల్ప్ డెస్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి,జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి,కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు వి.చంద్రారెడ్డి, వి.హనుమంత్ రెడ్డి, బి సంధ్యా జైపాల్ రెడ్డి, బీరప్ప యాదవ్, గోపాలమ్మ, చంద్రయ్య, ,సతీష్,ఆర్వో శ్రీధర్, మేనేజర్ నిర్మల రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి,వార్డు ఆఫీసర్లు అంగన్వాడీ ఆశా సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన దరఖాస్తులపై సమీక్ష చేపట్టిన డిఎల్పిఓ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్; మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పేట మండలంలో ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులపై డిఎల్పిఓ రవిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు డాటా ఎంట్రీ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామాల చొప్పున ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు.. డాటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ ఎంట్రీ చేయాలన్నారు. లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ డాటా ఎంట్రీ చేయాలని వారికి సూచనలు సలహాలు చేశారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. ఆర్ ఐ శరణప్ప ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు.. డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



గజ్వేల్, మేజర్ న్యూస్; రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం ఎంపీడీఓ మన్నెందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలకు సంబందించిన దరఖాస్తుల స్వీకరణను అధికారులు ప్రారంభించారు. ఇందుకోసం గ్రామంలో అధికారులు దరఖాస్తుల స్వీకరణకు 3 కౌంటర్లతో పాటు ఒక జెనరల్ కౌంటర్ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారుల నుండి మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మఇళ్ల పథకం, చేయూత పథకానికి సంబందించిన దరఖాస్తులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించారు. అదే విధంగా కొత్త రేషన్‌కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో కొత్తవారిని చేర్చుట, కొత్త పింఛన్ల కోసం, ఇతర ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందేందుకు ప్రజల నుంచి వచ్చే ఇతర ఫిర్యాదులు, వినతి పత్రాలను కూడా అధికారులు స్వీకరించారు. అలాగే గ్రామంలోని పలువురు నిర్వాసితులు వారికి రావలసిన పరిహారాలు, ప్యాకేజీలతో పాటు వారి సమస్యలకు సంబందించిన దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్చేల్మె స్వామి, ఉపసర్పంచ్ చింతకింది స్వామి, పంచాయితీ కార్యదర్శి నిఖిల, ఆశా వర్కర్లు సుజాత, భాగ్య, అంగన్వాడీ టీచర్ ప్రశాంత, డీలర్ పోకల సత్యనారాయణ, వార్డు సభ్యులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# బినామీ పేర్లతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాహా..!

-మాజీ మంత్రి హరీష్ రావు,తన అనుచరుల నిర్వాకం

-సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు పిర్యాదు

- డిసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



చిన్నకోడూర్, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావ్..తన అనుచరులు కలిసి సిద్దిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వాహా చేసారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాట్లాడారు... సిద్దిపేట పట్టణం లో ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు పంపిణి చేయకుండా వారి బినామీలా పేరు మీద సుమారు 650 కు పైగా ఇండ్లను స్వాహ చేసారని ఆరోపించారు.అంతే కాకుండా 200 కు పైగా డబల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంపిణి చేయకుండా అలాగే నిలిపివేయడం వెనుక అంతర్యం ఏమిటని హరీష్ రావ్ పై మండిపడ్డారు. ఇట్టి డబల్ బెడ్ రూం ఇండ్లు హరీష్ రావ్,తన అనుచరులు కలిసి బినామీల పేర్లతో స్వహ చేసిన విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులు దామోదర రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. స్వాహా చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లను స్వాదినం చేసుకొని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేద ప్రజలకు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు. నాణ్యత పరిమాణం పాటించక, నాసిరకంగా నిర్మించిన డబుల్ ఇండ్లు వర్షానికి ఊరుస్తూ,పగుళ్ళు ఏర్పడుతూన్నాయని..కాసులకు కక్కుర్తి పడి నాసిరకంగా నిర్మించిన సదురు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్,ఉపాధ్యక్షుడు నందబోయిన పర్శరామ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,ఎన్ఎస్ యూ ఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, నాయకులు మహేందర్,కోరిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం పాల్గొన్న

## – రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



కోహెడ మేజర్ న్యూస్:తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పును కోరుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేశారని ప్రజలు ప్రభుత్వం పై నమ్మకంతో నన్ను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రి పదవిని చేపట్టుటకు కృషి చేశారని వారికి ముందుగా ధన్యవాదాలు తెలియపరుస్తున్నానని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలు పరుస్తామని మొదటి దశగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అదేవిధంగా ఒక్కొక్క పథకాన్ని ప్రజలకు అందించుటకు



ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు శనివారం రోజున కోహెడ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి ర్యాలీగా లక్ష్మీ గార్డెన్ వరకు వచ్చారు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ ఖజానాను లూటీ చేసిందని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి అధికారాన్ని చేపట్టడాన్ని చూసి ఓర్వలేక బురదజల్లే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు మేము గతంలో పాలకులు దొంగతనం చేసి దోచుకున్నట్లుగా రాష్ట్రాన్ని దోసుకున్నారని తీయబడ్డారు మేము వారు అన్న వ్యాఖ్యలకు తొందర పడతలేమని రాష్ట్రంలో అంతా గమనిస్తున్నారని తెలిపారు దీని ద్వారా పార్టీ పద్ధతి గెలిచిన తర్వాత ప్రజలకు ఏ విధమైనటువంటి కార్యక్రమం జరగాలి ప్రజాపాలన ఏ విధంగా జరిగింది గ్రామాల్లో ప్రభుత్వం మీద ప్రతిపక్ష పార్టీలు ఏ విధంగా సహాయంగా వ్యవహరిస్తా ఉన్నాయి ఏడో తారీఖు రేపటికి మంత్రివర్గ ప్రమాణస్వీకారం చేసి నెల రోజులు అయ్యింది బిఆర్ఎస్ పార్టీ వాళ్లు మమ్మల్ని 420 అంటున్నారు మాకు ప్రజలకు అగ్రిమెంటు ఐదు సంవత్సరాలు మాకు నమ్మి ఐదు సంవత్సరాలు ప్రభుత్వం కోసం ప్రజలు ఓటు వేస్తే నెల రోజులకే 420 అంటున్నారు మరి వాళ్ళు 10 సంవత్సరాలు నెరవేరాని హామీలుకు వాళ్ళని ఏమనాలి 379 దొంగతనం కేసు,384ఎక్స్టన్ సెక్షన్ కింద,392 రాబరి, 395 సెక్షన్ల కింద ప్రజల వాళ్ల మీద కేసులు పెట్టడానికి మాకు అర్హత ఉంది వీళ్ళు మా గురించి 420 అంటారా మరి వీళ్ళని ఏమని అనాలి అని అన్నారు ఆరు గ్యారెంటీలు 100 రోజుల లోపు నెరవేర్చుతామని చెప్పాము అందులోనుండి రెండు గ్యారెంటీలు అల్రెడీ నెరవేర్చము మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల ఆరోగ్య భీమా కల్పించాము టిఆర్ఎస్ వాళ్లకు ఓర్వలేని తనంతో మా మీద లేనిపోని నిందలు వేస్తున్నారు ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు అని అన్నారు మా ప్రభుత్వాలు ఉన్నప్పుడు హామీలు ఇచ్చి నెరవేర్చని ఏవి ఉంటే చెప్పండి మీ 10 సంవత్సరాల పాలనలో 100 హామీలు నెరవేర్చని చెబుతాము... మిగిలిన నాలుగు పథకాలు కూడా రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర మొత్తం గ్రామ గ్రామాన వాడవాడనా ఇంటింటా ఇస్తుంటే ప్రజల స్పందన చూసి ఓర్వలేక పోతున్నారు ప్రజలు ప్రభుత్వం నుండి ఏమి ఆశిస్తున్నారో వాటిని తోచా తప్పకుండా పాటిస్తామని వెల్లడించారు గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసిందన్నారు మండలంలోని 13 ఎంపీటీసీ గ్రామాల పరిధి కార్యకర్తల నుండి ఆయా గ్రామాల సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులను గ్రామాల నుంచి కార్యకర్తలు దగ్గరుండి తెలుసుకొని ఆయా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు గ్రామాలలో వాస్తవాలను తెలుసుకొని ప్రజలకు చేదోడువాదోడుగా నిలవాలని సూచనలు చేయాలనీ కోరారు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు స్వాగతం పలికారు పలువురు పార్టీ నాయకులు అధికారులు మంత్రిని సన్మానించే అభినందించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, బసవరాజ్ శంకర్, శెట్టి సుధాకర్, భీమ్ రెడ్డి మల్లారెడ్డి, దొమ్మట జగన్ రెడ్డి, గొరిటాల లక్ష్మణ్, భీమ్ రెడ్డి తిరుపతిరెడ్డి , చింతకింది శంకర్, అబ్దుల్ రఫీ, వింజపల్లి సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి,ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజ్,బందల కిషన్,వేల్పుల వెంకటస్వామి,చిలువురి సనత్ రెడ్డి,కోతి భాస్కర్,ఇట్టిరెడ్డి రజినీకాంత్ రెడ్డి,ఇట్టిరెడ్డి మహేందర్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



పాపన్నపేట మేజర్ న్యూస్ : ఏడుపాయల చెక్ డ్యాం లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు పాపన్న పేట యస్ ఐ మహిపాల్ రెడ్డి వెల్లడించారు. ఆయన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శనివారం ఏడుపాయల చెక్ డ్యాం లో ఒక గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు తమకు సమాచారం అందిందన్నారు . వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, శవాన్ని బయటకు తీసి పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. దీంతో ఎవరో గుర్తు తెలియని 30 నుండి 35 సంవత్సరాలు వయసుగల గుర్తుతెలియని వ్యక్తిగా నిర్ధారించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరికైనా మృతుడి ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాల్సింది యస్ ఐ మహిపాల్ రెడ్డి సూచించారు.

# మండలంలో ప్రారంభమైన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ కార్యక్రమం



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయం, మానవ వనరుల కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీ లపై వచ్చిన దరఖాస్తులను అధికారులు సిబ్బంది శనివారం ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించారు. ఆయా గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నమోదు చేయడం, వాటి ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, మండల పరిషత్తు, తాహసిల్దార్ కార్యాలయ అపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివసిందు చౌరస్తాలో ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రారంభం

**● నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం ● బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివసింధూ చౌరస్తాలో నూతనంగా ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రారంభమయింది. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ లు హాజరై బిర్యాని సెంటర్‌ను ప్రారంభించారు. నగరంలో రోజు రోజుకు బిర్యాని ప్రియులు పెరుగుతున్నారని వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఎస్‌పి బిర్యాని సెంటర్ నిర్వాహకులు శుచి, శుభ్రత పాటిస్తు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. శుచి, శుభ్రత పాటించడంతో పాటు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని తద్వారా ఎస్‌పి బిర్యాని సెంటర్ పేరు ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు. వనస్థలి



పురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల కాలనీల వాసులకు స్వచ్ఛమైన, నాణ్యమైన రుచికరైన బిర్యానిని అందించాలనే లక్ష్యంతో ఎస్‌పి బిర్యాని సెంటర్‌ను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు పాటి వరప్రసాద్ తెలిపారు. స్వచ్ఛమైన నెయ్యితో, సొంత తయరీ మసాలాలతో రుచికరమైన బిర్యాని అందించడమే ఎస్‌పి బిర్యాని సెంటర్ ప్రత్యేకత అని ఆయన వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాటి వరప్రసాద్, శివారెడ్డి, ప్రశాంత్, గణేష్, బిజెపి డివిజన్ పార్టీ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, డివిజన్ ఉపాధ్య క్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో జరుగుతున్న శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞంకు భక్తుల నుంచి విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో జనవరి 1వ తేదినుంచి ప్రారంభం అయిన "అమృత్ మహోత్సవ్ –శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం" ప్రవచనాలను శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహారాజ్ ప్రియ శిష్యుడు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహారాజ్‌చేత నిర్వహిస్తున్న "అమృత్ మహోత్సవ్ – శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" ప్రవచనాల బోధన కార్యక్రమానికి ప్రతినిత్యం భక్తులనుంచి విశేష స్పందన వస్తోంది.

శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రధానంగా శ్రీకృష్ణుడి రాస్ లీలా,ఉద్ధవ్ చరిత్ర,శ్రీకృష్ణ రుక్మిణి వివాహం దృశ్యా ఘట్టాలు భక్తులను ఎంతో ఆకట్టుకోవడంతో భక్తులందరు భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా బాల్‌యోగి



బ్రహ్మర్షి అమృత్‌దాస్ ఖాకీజీ మహారాజ్ శ్రీమద్ భాగవత్ కథా ప్రవచనాల్లో భాగంగా శ్రీకృష్ణుడి రాస్‌లీలా,ఉద్ధవ్ చరిత్ర,శ్రీకృష్ణ రుక్మిణిల వివాహలకు సంబంధించిన ప్రవచనాలను భక్తులకు ఎంతో చక్కగా బోధించి,భక్తుల ఆదరణను చూరగొన్నారు. భాగవత్ కథా ప్రవచనాలకు జంట



నగరంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలిరావచ్చి,ఎంతో భక్తి,శ్రద్ధలతో బ్రహ్మర్షి అమృత దాస్ ఖాకీజీ మహారాజ్ అధ్యాత్మిక ప్రవచనాలను భక్తి,శ్రద్ధతో ఆలకించారు. అనంత రం భక్తులందరు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహారాజ్‌ను దర్శించుకుని, ఆయనకు సాష్టాంగ నమస్కారాలుచేసి,మహారాజ్‌ద్వారా తగిన ఆశీర్వాదం తీసుకున్నారు. చివరగా భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ శిష్యులు ఎంతో శ్రద్ధతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేసిన డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్ న్యూస్‌ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అండ టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఏం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా ప్రతి నెలలో రెండు,మూడు సార్లు రోగుల సహాయకులకు ఇతరులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సుమారు 500 మంది ఆసుపత్రి ఇన్‌పేషంట్,అటెండర్‌లకు పరిశుభ్రమైన అన్నంను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కుటుంబం,స్నేహితులు,యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని ఆసాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె. శ్రీనివాస్,ఖాలీద్,వైదిక్, ఎం.ఎన్.జె. యూనిట్ కార్యదర్శి బి. శివకుమార్,ఈ.ఎస్.ఐ.రాజ్‌కుమార్,మహ్మద్ చౌష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అంద్రోని క్రాంతి స్కూల్ కేంద్రంను సందర్శించిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన పథకాల్లో తగిన లబ్దిపొందేందుకోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం కార్వాన్ నియోజకవర్గంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు కురకుల కృష్ణ,చంటీబాబు,ముంగి రఘుపాల్‌రెడ్డిలుకల్సి ప్రత్యేకంగా క్రాంతి స్కూల్‌వద్ద ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న స్థానిక ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాల అమలు గురించి వారికి క్లుప్తంగా వివరించారు. ప్రజా పాలన కార్యక్రమానికి కార్వాన్ నియోజకవర్గం ప్రజలనుంచి విశేషస్పందన లభించిందని,అర్హులైన వారందరికి తప్పకుండా ప్రభుత్వ పథకాల్లో తగిన లబ్ది కలుగుతుందన్నారు.

# మల్లంపేట్‌లో మార్మోగిన శ్రీరామ నామస్మరణ



దుండిగల్ మేజర్ న్యూస్ : శ్రీరామ నామస్మరణతో మల్లంపేట్ మార్మోగింది. అయోధ్యలోని శ్రీరామ మందిరంలో జనవరి 22న బలరాములు కొలువుదీరనున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అక్షింతలను శోభాయాత్ర వైభవంగా సాగింది. శ్రీరామ నామంతో వీధులన్నీ మార్మోగాయి. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లోని ప్రణీత ప్రణవ్ లీఫ్ లో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అయోధ్య రామ్ మందిర్ నుండి వచ్చిన అక్షింతలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కాలనీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ అయోధ్యా నుండి వచ్చిన అక్షింతల స్వాగత కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కాలనీలో ప్రతి ఇంటింటికీ పల్లకి సేవతో వెళ్ళి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ బాషి, జనరల్ సెక్రటరీ గజేందర్ రెడ్డి, కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మోహనం



నల్లారి హెత్విత కూచిపూడి రంగ ప్రవేశం రవీంద్రభారతి లో సమ్మోహనం గా సాగింది. మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువు దీపికా రెడ్డి శిష్యురాలు హెత్విత

**ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్**



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్‌అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎమ్మెల్యే ని, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ లను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఎం.వి.రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.దేవ్ రాజ్, కార్యదర్శులు సేనాపతి, ఏ.బాలయ్య గౌడ్, ఏ.అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గాలయ్య, ఎస్.రామకృష్ణ, పివి రమణ, ఫైనాన్స్ సెక్రటరీ పి వెంకట్ రెడ్డి, సలహాదారు పి.లక్ష్మారెడ్డి, డి.ఆదిరెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, దయానంద్, జ్ఞానేశ్వర్, కల్చరల్ సెక్రటరీ డి.సాయన్న, ఎండీ అంకూస్, కాలనీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, మరియు స్థానిక నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, చారి, మల్లేష్ గౌడ్, దుర్గారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు కూకట్‌పల్లి ప్రజలను కాపాడుకుంటా



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో డివిజన్ కు సంబంధించిన అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనను రాష్ట్రంలోనే రెండవ భారీ మెజార్టీ సభ్యునిగా గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేపిహెచ్బి డివిజన్లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.. డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు కూడా గెలుపులో కీలక పాత్ర వహించారని వీళ్ళందరికీ కూడా ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.. అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించి నేడు అభివృద్ధికి మారుపేరుగా కూకట్ పల్లి నియోజకవర్గంను తీర్చిదిద్దామని తెలిపారు. ఇకముందు కూడా పార్టీలు ఏమైనా సరే అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళతామని అన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటానని అన్నారు. అలాగే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలామంది దళితులు ఇప్పటికే దళిత బంధుకు దర్ఖాస్తు చేసుకున్నారు అని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో దళిత బంధు రద్దు చేయవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కృషి చేస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సన్మానం



ఉప్పల్ నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారి సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరాముని పాదుకలను దర్శించుకున్న స్వర్ణ కార సంఘం ప్రతినిధులు

## పాదుకల తయారీ దారు పట్టంపల్లి రామలింగాచారికి సత్కారం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనగరంలోని బోయినపల్లిలో అయోధ్య శ్రీ రాముని పాదుకలను తయారు చేస్తున్న బ్రహ్మ శ్రీ పిట్టంపల్లి రామలింగాచారిని తెలంగాణ స్వర్ణ కార సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అయోధ్య శ్రీ రాముని పాదుకలను తాకడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్వర్ణ కార సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మ శ్రీ వింజమూరి రాఘవాచారి, రాష్ట్ర కార్యదర్శి రాగిఫణి సతీష్‌చారి, పోతులూరి చారి, సంతోష్‌చారిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం యావత్తు ఎదురు చూస్తున్న అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని అయోధ్య శ్రీ రాముని అక్షితులు ఇంటింటికి పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమైన విషయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అయోధ్య శ్రీ రాముడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజం ఏర్పాటు కావాలని వారు ఆకాంక్షించారు.



# ఘనంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం గోపనపల్లి లోని ఆయన కార్యాలయంలో అభిమానులు,బిజెపి పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, అభిమానులు, యువకులు, మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి సత్యనారాయణకు ఎన్జీఓల శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజలమండలి భూగర్భ జల వనరుల విభాగం సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణను ఖైరతాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో ఎన్జీఓలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అడ్వైజర్ గున్నా కృష్ణచంద్రారెడ్డి, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ సిఈఓ టి. సురేందర్, పుష్పగిరి, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు పుష్పయాదగిరి, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సిఈఓ కె. సుభాష్‌చంద్ర, గరిదర్, శివారెడ్డి, అనూష తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ తిరుమలనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు మరియు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. హాజరయ్యారు ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న అందరి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను గుర్తించడమే కాకుండా వారి అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాకేష్, అనితరాణి, అరుణాదేవి, గాయత్రి, సరిత, హరిశ్చంద్ మరియు సిబ్బందితో పాటు స్థానిక నాయకులు గడియారం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య బ్రహ్మ దుర్భాకుల వెంకటేశ్వర్లు, గిరిజ దంపతుల కూతురు మౌనిక , ఎర్రవల్లి అనంత పద్మనాభరావు రమ దంపతుల కుమారుడు అవిష్ తేజ నగరంలోని మెహదీపట్నం కినార గ్రాండ్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్ రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఇన్ఫర్మేషన్ కాలనీలో కార్పొరేటర్ మార్నింగ్ వాక్



హయత్ నగర్ మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ జీహెచ్ ఎంసీలో నిధులు లేకపోవడం వలన కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో రాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. కాలనీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శోభన్ కుమార్, సంక్షేమ సంఘం సభ్యులు ఫణి కుమార్, నారాయణ, రామి రెడ్డి, రమణ, వెంకటేశ్వరరావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య మంత్రికి చేగుంట ఆరు సమస్యల నివేధిక



చేగుంట: మేజర్ న్యూస్:-చేగుంట పట్టణంలో తిష్ట వేసి, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆరు సమస్యల నివేధిక దరఖాస్తును తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహాకు మాజీ ఉపసర్పంచ్ చిట్టబోయిన రఘుపతి అందజేశారు. శనివారం చేగుంట మండల ప్రజా పరిషత్ ఆవరణలో జరిగిన ప్రజా పాలన ముగింపు కార్యక్రమానికి వచ్చిన మంత్రికి చేగుంట సమస్యలను విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వాలకు నివేదించిన పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే. నూతన ప్రభుత్వ కాలంలోనైనా పరిష్కారమవుతాయన్న ఆశతో, చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేసి,24 గంటలు సేవలందించే ఆసుపత్రి గా మార్చాలని ,ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని, గ్రామ రోడ్లను విస్తరించాలని, మెదక్ రోడ్డునగల రైల్వే గేటు పై బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో క్రీడా స్టేడియంలో ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు అందించాలని, వారికి, సొంత స్థలం ఉన్నవారికి గృహ నిర్మాణ పథకాన్ని అందించాలని నివేదికలో పొందుపరిచి మంత్రికి అందజేసి,చేగుంట ప్రజల తరఫున కోరిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు చేగుంట మాజీ ఉపసర్పంచ్ చిట్టబోయిన రఘుపతి తెలిపారు.

# ఆరు గ్యారెంటీ పథకాలను అందజేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ్మా
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠంగా నిర్వహిస్తున్న అభయహస్తం





తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణం లో 16 వార్డులో శనివారం పదేండ్ల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణకు అవినీతితో పాటు అప్పులను తెచ్చిందని, ఈ రాష్ట్ర ప్రజలకు కావాల్సిన నీళ్ళు, నిధులు, నియామకాలు ఉత్తమాటగానే నిలిచాయని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ్మ అన్నారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకం ప్రజాపాలనలో చివరి రోజు భాగంగా తూప్రాన్ పట్టణంలోని శాధిఖాన లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే ఉచిత బస్ పథకాన్ని ఆడవాళ్ళకు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్నికి ఒరగబెట్టింది ఏమిలేదన్నారు. ఏ ఊరు వెళ్ళినా, ఇండ్లు, ఇండ్ల కోసం స్థలాల కోసం దరఖాస్తులు తప్పా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు మరియు ఇండ్ల కోసం స్థలాలు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు ఒక చరిత్ర ఉందని ఆయన అన్నారు. మార్పుకోసం తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చారు. తెలంగాణ లో ప్రజలు పదేండ్ల బిఆర్ఎస్ పాలనను చూసి మార్పు కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తీర్పునిచ్చారని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యులు దామోదర్ రాజనర్సింహ్మ అన్నారు. మెడికల్ కళాశాలల భవనాలు ఏర్పాటు కావడం తప్ప అందులో నియామకాలు జరగలేవని ఆయన ఎద్దేవ చేశారు. విద్యా, వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండగా నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అడీషనల్ కలెక్టర్ రమేశ్, ఆర్డీఓ , జయచంద్రారెడ్డి, ప్రజాపాలన స్పెషల్ అధికారి , డిపిఆర్ఓ ఏడుకొండలు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, తూప్రాన్ తహశీల్దార్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజొద్ధి తో పాటు మున్సిపల్ చైర్మెన్ బొంది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల జ్యోతీ రవీందర్ గుప్త, జిన్న భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామునిగారి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, శ్రీశైలంగౌడ్, మామిడి వెంకటేష్, లతో పాటు మున్సిపల్ ఆర్.పి. లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సోమన్న జాతర ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న సోమన్న జాతర మరియు కళ్యాణం కొరకు పెద్ద ఎత్తున్న భక్తులు రానున్న సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పుష్పనగేష్ ట్రాఫిక్ డిపార్ట్మెంట్,లా అండ్ ఆర్డర్ డిపార్ట్మెంట్ ఎస్ఐలు సుభాష్,శశికాంత్ గార్లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి,భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి అని,లా అండ్ ఆర్డర్ కు ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవాలి అని కార్పొరేటర్ గారు పోలీస్ అధికారులకు ఆదేశించడం జరిగింది.అలాగే లైటింగ్,శానిటేషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ గారు యాదవ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు.వారితో ఆలయ అధ్యక్షులు రాగం రమేష్,బైకన్ నవీన్,రాగం కృష్ణ,రాగం రాంచందర్,వనం కుమార్,రాగం శ్రవణ్,బైకాన్ లక్ష్మీనారాయణ, చాకలి నర్సింహా,వనం చిన్న,మహేష్, ఖాజా, మల్లికార్జున్, వాసుదేవ్, శ్రీను, చంద్రకళ,యాదవ సంఘం సభ్యులు.

# సీఎంఆర్ నిర్ణీత గడువులోగా ఇవ్వాలి

## అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వానాకాలం, యాసంగి 2022-23 సీజన్ కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ ను(సి ఎం ఆర్) నిర్ణీత గడువు లోగా అందించాలని అదనపు కలెక్టర్ మాధురి రైస్ మిల్లర్లకు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లోసివిల్ సప్లైస్ అధికారులు, డిప్యూటీ తాసిల్దారు,రైస్ మిల్లర్స్,ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు తో గత వానాకాలం మరియు యాసంగి (2022-23 ) కి సంబందించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ పెట్టవలసిన కస్టమ్ మిల్లింగ్ రైస్ దిగుమతిలో ఎఫ్ సి ఐ, సివిల్ సప్లయ్ కు సంబందించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. వానాకాలం 2023-24 ధాన్యం రవాణాకు సంబంధించి రసీదులను త్వరిత గతిన సమర్పించి నట్లయితే డబ్బు చెల్లించడం జరుగుతుందని ధాన్యం రవాణా కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డి ఎం సుగుణ బాయ్, రైస్ మిల్లర్లు,ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, డిప్యూటీ తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య శ్రీరాముని అక్షింతల శోభయా యాత్ర పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలో నీ బొంబాయ్ కాలనీ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి శ్రీ రామాలయం వరకు నిర్వహించిన అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతల వితరణ శోభాయాత్ర కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు.అంతకుముందు కన్యకా పరమేశ్వరి ఆలయం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి సభ్యులు,బి.అర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శివసేన యూత్



బెజ్జంకి, సూర్యన్యూస్: మండల కేంద్రానికి చెందిన పత్రి లత ఇటీవల అనారోగ్యంతో కారణాలతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు అందజేశారు.పరామర్శలో శివసేన యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి సతీష్, గుబిరె చంద్రం,రాకేష్, హరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.